
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 236 | గురువారం 16-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## కుల కార్పొరేషన్ల' భర్తీకి గ్రీన్‌సిగ్నల్

### ఒకట్రెండు రోజుల్లో జీవో



- మీనాక్షి నటరాజన్‌తో భేటీలో సీఎం నిర్ణయం
- పీఏసీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ పీసీసీ చీఫ్‌నకు విజ్ఞప్తి

హైదరాబాద్

అధికార పార్టీలోని ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కార్పొరేషన్ చైర్మెన్లు, పాలక మండళ్లకు సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్నాయి. కాకపోతే ప్రస్తుతానికి నాయిబ్రాహ్మణ, పద్మశాలి, రజక తదితర కులాలకు చెందిన కార్పొరేషన్లలోని పోస్టులనే భర్తీ చేయనున్నారు.

-మిగతా 2 లో



## మహిళా బిల్లుకు ఓకే ... డీలిమిటేషన్ బిల్లుకు

- రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోంది
- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతాం
- వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే

న్యూఢిల్లీ,

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు.

-మిగతా 2 లో



## కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి:


మా సబ్ ట్యాంక్,/ హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్/ ఏప్రిల్ 15

కేబుల్ టీవీ జర్నలిస్టులకు జిల్లాలలో పనిచేస్తున్న వారికి నలుగురికి చొప్పున హైదరాబాద్ హెడ్ కోటర్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 12 మందికి అక్రిడేషన్స్ కార్డ్స్ ఇవ్వాలని బుధవారం ఐ ఎన్ పి ఆర్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ కలిసి వివరిస్తున్న కేబుల్ టీవీ జర్నలిస్ట్ జేఏసీ కన్వీనర్లు పొదిల వెంకట్ బి నరసింహ చారి డాక్టర్ పాశ రంజిత్. అందుకు సావధానంగా విని కమిషనర్ కు మీ వాదనలు వినిపిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం
- చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిది
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

2 లో



## మళ్లీ తోక జాడిస్తున్న పాక్..

- భారత్లో చూడబడినందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం..
- భారత్లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాదం లాంచ్ ప్యాడ్ల పునరుద్ధరణ
- భారత్ లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్కు అదును ..
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్

2 లో






## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- మొదటి సంవత్సరంలో 77 శాతం
- రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్
- ఫలితాల్లో అమ్మాయిలదే హవా

అమరావతి,

ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి

-మిగతా 2 లో

## రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల డిఐఈఓ లను వెంటనే సస్పెండ్ చేయాలి

హ్యాబిట్స్ /హైదరాబాద్/ సామాజిక తెల్లదన న్యూస్ /ఏప్రిల్ 15

రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల్లో వేసవి సెలవుల్లో కూడా చట్టవిరుద్ధంగా ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలను నిర్వహిస్తున్న ప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పోరేట్ కాలేజ్ యాజమాన్యాల కొమ్ము కాస్తూ కాపాడుతున్న రంగారెడ్డి డీఐఈఓ వెంక్యా నాయక్, హైదరాబాద్ డీఐఈఓ ఒడ్డెన్న లను వెంటనే సస్పెండ్ చేయాలనీ ఏఐఎంఐఎం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లేటి మహేష్ బాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా గత కొన్ని సంవత్సరాల నుండి కాలేజీలకు ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఎన్ని సార్లు విద్యార్థి సంఘాలు ఈ ఇద్దరికీ మెమోరశీ డ శీ ఇచ్చిన స్పందించిన దాఖలా లు లేవని ఆయన ఆరోపించారు. ఈ ఇద్దరి డిఐ ఏఈఓ లను సస్పెండ్ చేస్తే హైదరాబాద్ మొత్తం బాగుపడుతుందని ఇలాంటి ఆఫీసర్లు పేద విద్యార్థులకు ఎలాంటి సహాయం చేయలేరని మహేష్ బాబు తన ఆవేదన వ్యక్తం చేశారు.



రంగారెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాల్లో వేసవి సెలవుల్లో కూడా చట్టవిరుద్ధంగా ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలను నిర్వహిస్తున్న కార్పోరేట్ కాలేజ్ యాజమాన్యాల కొమ్ము కాస్తూ, వాటిపై చర్యలు తీసుకోకుండా, కాపాడుతున్న రంగారెడ్డి DIEO వెంక్యా నాయక్, హైదరాబాద్ DIEO ఒడ్డెన్న లను వెంటనే సస్పెండ్ చేయాలనీ AIMIM(inq ) పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది

- - - మహేశ్ బాబు చోళ్ళేటి.
స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్

## పునర్విభజన జనాభా ప్రకారమే


- రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే
- సిఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



వరంగల్,

: నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు

-మిగతా 2 లో



## దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు లేవు

- అధికారికంగా ప్రకటించిన కేంద్రం


న్యూఢిల్లీ,

దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు ఏవీ లేవని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారిక ప్రకటనలో తెలియజేసింది. భారత దేశంలో వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యూఈ) ఉద్భవించి ఐదు దశాబ్దాలకు పైగా గడిచిందని, ప్రస్తుతం వారి ప్రభావం దేశంలో ఎక్కడా లేదని కేంద్రం తెలిపింది.దేశంలో నక్సల్స్ ప్రభావం ఉన్న తొమ్మిది రాష్ట్రాలకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని తెలిపిందని అధికారులు వెల్లడించారు. 'దేశంలోని ఏ జిల్లా కూడా ఇకపై ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత క్యాటగిరీలో లేదు' అని ఆ ప్రకటనలో పేర్కొన్నది. కాగా, దేశాన్ని మావోయిస్టు రహితంగా తీర్చిదిద్దినట్టు హోం మంత్రి అమిత్ షా మార్చి 30న పార్లమెంట్‌లో ప్రకటించారు.

-మిగతా 2 లో

## తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు

- పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం
- వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్,

-మిగతా 2 లో

## నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం

- దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు
- తమిళనాడు సీఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు



చెన్నై

దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.

-మిగతా 2 లో

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం
- చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిది
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్,**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## పునర్విభజన జనాభా ప్రకారమే

మొదటి తరువాయి

సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి తరువాయి

సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు లేవు

మొదటి తరువాయి

దేశంలో నక్సలిజాన్ని మార్చి 31నాటికి అంతం చేయాలనే లక్ష్యంతో కేంద్రం నిర్వహించిన ఆపరేషన్ విజయవంతమైందని ఆయన చెప్పారు.

## తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు

మొదటి తరువాయి

మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది.నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

## నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం

మొదటి తరువాయి

స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి.

# మళ్లీ తోక జాడిస్తున్న పాక్..

- భారత్లో చూడబడినందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం..
- భారత్లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాదం లాంచ్ ప్యాడ్ల పునరుద్ధరణ
- భారత్ లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్కు అదును ..
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్

**న్యూఢిల్లీ**
జమ్మూకశ్మీర్ లో మరోసారి అలజడి సృష్టించడం కోసం పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదుల ను భారత్‌లోకి పంపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం కలిసి ఈ ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు (బుధవారం) హెచ్చరించాయి. ఉగ్రవాదులను చొప్పించడం కోసం పాకిస్థాన్.. నియంత్రణ రేఖ వెంబడి, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద



లాంచ్‌ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉంది. అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇదే అదునుగా భావించి పాకిస్థాన్ ఈ కుట్రకు పాల్పడుతోందని నిఘా విభాగానికి చెందిన ఓ అధికారి తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దాంతో పాకిస్థాన్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున గ్రూపులుగా ఉగ్రవాదులను పంపి భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని పాకిస్థాన్ చూస్తోంది. ఇలాచేస్తే కొందరైనా భారత్‌లోకి చొరబడగలరని పాకిస్థాన్ భావిస్తోంది. గత ఏడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దాంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

# డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తాం

-మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము అనుకూలం
-- కేంద్రం తీసుకొస్తున్న విధానం సరికాదు
-- ప్రతిపక్ష 'ఇండియా బ్లాక్' పార్టీలు స్పష్టం

**న్యూఢిల్లీ**
"డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేము వ్యతిరేకం కాదు. కానీ కేంద్రం ఈ బిల్లును తీసుకొస్తున్న విధానం సరికాదు" అని ప్రతిపక్ష 'ఇండియా బ్లాక్' పార్టీలు స్పష్టం చేశాయి. బుధవారం నాడిక్కడ రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండియా బ్లాక్' పార్టీల సమావేశం జరిగింది. ఒకపక్క రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుండడం, మరోపక్క కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల డిమాండ్లను పట్టించుకోకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఏకపక్షంగా 'మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్'ను ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఆ బిల్లులపై ప్రతిపక్ష "ఇండియా బ్లాక్" పార్టీల సమావేశంలో నేతలు చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కె.సి వేణుగోపాల్, జైరాం రమేష్, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తేజస్వీ యాదవ్ (ఆర్జేడీ), టి.ఆర్ బాలు (డీఎంకే), సంజరు సింగ్ (ఆప్), సంజరు రౌత్, అరవింద్ సావంత్ (శివసేన), నిలోత్పల్ బసు (సీపీఐ(ఎం), ఆనీరాజా (సీపీఐ), సుప్రియా సూలే (ఎన్సీపీ), సాగరిక ఘోష్ (టీఎంసీ), కె.ఎం మణి



(కేరళ కాంగ్రెస్), ఎన్.కె ప్రేమ్ చంద్రన్ (ఆర్ఎస్పీ), ఈటి మొహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), కపిల్ సిబల్ (ఇండిపెండెంట్) పాల్గొన్నారు. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వర్చువల్‌గా పాల్గొన్నారు.

**ఈ బిల్లు రాజకీయ ప్రేరేపితమైంది: ఖర్గే**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని, ఈ బిల్లును కేంద్రం తీసుకొస్తున్న విధానం సరికాదని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. అలాగే, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తాము వ్యతిరేకించడం లేదన్నారు. కానీ, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్నే తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు పన్నుతోందని విమర్శించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కుల కార్పొరేషన్ల' భర్తీకి గ్రీన్‌సిగ్నల్

మొదటి తరువాయి

ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో సీఎం బుధవారం కీలక సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో దాదాపు నాలుగు గంటలపాటు వారు పలు అంశాలపై చర్చించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, కార్యదర్శులు, ఇతర ఆర్గనైజర్ల పోస్టుల భర్తీపై కూడా వారు సమాలోచనలు చేసినట్టు తెలిసింది. మండల, బూత్ లెవల్ కమిటీల ఏర్పాటుపై సైతం వారు చర్చించారు. కేంద్రం చేపడుతున్న నియోజకవర్గాల పునర్ విభజన, రాష్ట్రానికి జరగబోయే నష్టం గురించి ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. కాంగ్రెస్ సంస్థాగత విషయాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా త్వరలోనే పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ)ని నిర్వహించాలంటూ ఆయన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా కార్పొరేషన్లతోపాటు పార్టీ పదవులను భర్తీ చేసేటప్పుడు క్రియాశీలకంగా ఉన్న జిల్లాలు, అక్కడి





ఉంచుకుని సామాజిక సమీకరణాలు, పొందికలపై దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు. ఇప్పటికే కార్పొరేషన్ చైర్మెన్లు, ప్రభుత్వ సలహాదారుల పోస్టుల కోసం వందలాది మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఆ జాబితాను సాధ్యమైనంతగా వడబోసి, పార్టీకి విధేయులుగా ఉండి, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం పని చేసి, క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించాలని సీఎం భావిస్తున్నారు. వారిలోంచి మొదటి దఫాగా 20 నుంచి 25 మందికి పదవులను కట్టబెట్టాలని ఆయన నిర్ణయించారు.

సామాజిక సమీకరణాలు, పార్టీ కోసం పనిచేసిన నేతలు తదితరాంశాలపై జాబితాను రూపొందించాలంటూ సీఎం సూచించారు. ఒక్కో ఆశవహుడి పేరును ప్రస్తావిస్తూ ఆయన చర్చించారు. 'ఒక్కరికి కేవలం ఒక పదవే...' అనే సూత్రాన్ని పక్కాగా, తూ.చా. తప్పకుండా పాటించాలంటూ కోరారు. ఇదే విధంగా భవిష్యత్ అవసరలను దృష్టిలో ఇదే సమయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక తరగతులకు ప్రాధాన్యతనిస్తూనే రెడ్డి సామాజిక తరగతిని కూడా 'సంతృప్తి' పరిచే విధంగా జాబితాలను సిద్ధం చేయాలని సీఎం... పీసీసీ చీఫ్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో కనీసం 30 శాతం మహిళలకు కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## బీహార్ సీఎంగా సమ్రాట్ చౌదరి ప్రమాణం

**పాట్నా**
బీహార్ 24వ ముఖ్యమంత్రిగా బీజేపీకి చెందిన సమ్రాట్ చౌదరి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ సయ్యద్ అత్ హస్నైన్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం, జేడీ (యూ)



అధ్యక్షుడు నితీశ్ కుమార్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలో తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సమ్రాట్ చౌదరికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవ పట్ల ఆయన అంకిత భావం, క్షేత్రస్థాయి అనుభవం రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా, ఇద్దరు జేడీ(యూ) నేతలు ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టవచ్చునని భావిస్తున్నారు. ఈ రోజు నుంచే తాను పనిలోకి దిగుతానని, ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ సీఎం నితీశ్ కుమార్ అభివృద్ధి చేసినా పాలనా విధానాలను రాష్ట్రంలో అనుసరిస్తానని చౌదరి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## మహిళా బిల్లుకు ఓకే ... డీలిమిటేషన్ బిల్లుకు నో

మొదటి తరువాయి

ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం లోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని ఖర్గే పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్నారు.

# అబార్షన్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ ఏప్రిల్ (15):** జిల్లాలో అబార్షన్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కేసు వెనుక ఉన్న కారణాలు, చోటుచేసుకునే ప్రాంతాలపై సమగ్ర పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గోపాలపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఈడీడీ (జుణణ) డెలివరీ రిజిస్టర్లను పరిశీలించి, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు మరియు అబార్షన్ ల వివరాలపై విచారణ చేశారు. అబార్షన్ కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. అబార్షన్ ల కారణాలు, అవి ఎక్కడ జరుగుతున్నాయి అనే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు ఆసుపత్రిలో మెరుగైన సేవల కోసం అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు ఫైల్ రూపంలో సమర్పించాలని అధికారులకు సూచించారు. మహిళలకు న్రూ౦ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలికపాడులో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన గోపాలపేట మండలం పొలికేపాడు గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లుల విడుదలకు సంబంధించిన విషయాన్ని తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన 35 ఇళ్లలో 34 ఇళ్లు గ్రౌండింగ్ పూర్తి కాగా, 3 ఇళ్లు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు తదుపరి దశలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ నమూనా ఇల్లు పరిశీలన తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ శైలి మరియు ఇతర వివరాలను తెలుసుకున్నారు. హౌసింగ్ పీడీ మాట్లాడుతూ, ఈ భవనం త్వరలో అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) కార్యాలయంగా ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం లో సెన్సస్ (జన గణన ) ప్రక్రియపై అధికారులతో సమావేశామైన కలెక్టర్ వేగంగా హెచ్ ఎల్ బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ ) గుర్తించి, డిమార్కేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ పీడీ విటోభా, సీపీ ఓ హరికృష్ణ, తహసీల్దార్ తిలక్, ఎంపీఓ భవాని, వైద్యాధికారిని కృష్ణకుమారి, పోలికపాడు సర్పంచ్ బంగారయ్య, ఉప సర్పంచ్ జంపన్న, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గ్రామీణ పేదల జీవనో పాధికి ఉపాధి హామీ పథకం పనిని సద్విని యోగం చేసుకోవాలి.

**-సర్పంచ్ఎడ్ల వెంకట్ రెడ్డి**



**భువనగిరి,రూరల్ 15 సామాజిక తెలంగాణ** భువనగిరి మండలం,బిఎన్ తిమ్మాపురం,గ్రామంలో మన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,2026-2027 కు సంబంధించిన ఆర్థిక సంవత్సరం,100 రోజుల గ్రామీణ ఉపాధి హామి పథకం (కరువు పని) ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని,ఈ 100 రోజుల ఉపాధి హామీ పథకం గొప్ప పథకం అని,దీనిని అందరూ సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఎండాకాలం సందర్భంగా తగిన ఆరోగ్యజాగ్రత్తలు తీసుకుని ఉపాధి పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ కు సూచిస్తూ,ఎండాకాలం దృష్ట్యా ఉపాధి కార్మికులకు మంచి నీటి సదుపాయం,నీడ గొడుగులు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించి వారికి తగిన సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొంకేన పాండురంగం,పిన్నెం పాండు మాజి ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,ఎడ్ల ప్రతాప్ రెడ్డి,దొంకేన అశోక్ గ్రామస్థులు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్**





**భువనగిరి,ఏప్రిల్ 15 సామాజిక తెలంగాణ** యాదాద్రి,భువనగిరి జిల్లా ప్రముఖ,న్యాయవాది కోర్టు గ్రంధాల యం కార్యదర్శి, సామ,రాజేందర్,రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన వేడుకల్లో మున్సి పాలిటీ మాజీ చైర్మన్ ప్రస్తుత వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల ముఖ్య అతిధు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి,శాలువాతో,సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా,ఎంజేఎఫ్ మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ,అన్న అంటే నేనున్నానని ఆపదలో ఆదుకునే,మంచి మనసున్న నాయకులు,ప్రముఖ న్యాయవాది మోటివేటర్ ఎంతో,మంది యువకులను రాజకీయం లో లీడర్లను తయారు చేసారని అదే విధంగా,న్యాయవాద వృత్తి లో తన వాక్చాతుర్యంతో తన వద్దకు,వచ్చే కక్షిదారుల కేసులను,న్యాయమూర్తులతో వాదించి వారిని గెలిపించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. లాయర్ అంటేనే ఆమ్మో ఎన్ని డబ్బులు తీసుకుంటాడో ఎన్ని వేల లక్షల,రూపాయలు ఖర్చు అవుతాయో అని భయపడే వారికి నిరు,పేద ప్రజలకు ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు. ఇటువంటి న్యాయవాది యాదాద్రి,జిల్లాలో ఉండడం గర్వకారణమని అన్నారు. ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉండే ఇటువంటి న్యాయవాది సామరాజేందర్ రెడ్డి,ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషా లతో సదా,వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు,మరెన్నో జరుపుకో వాలని మనసారా ఆకాంక్షిం చారు. ఈ జన్మదిన వేడుకల్లో మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## భీమా జీవితానికి ధీమా

**భువనగిరి ఎల్ ఐ సి బ్రాంచ్ మేనేజర్:ఆర్ బలరాం**



**భువనగిరి,ఏప్రిల్ 15 సామాజిక తెలంగాణ** భువనగిరి భారతీయ జీవిత భీమా సంస్థ ఎల్ ఐ సి కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ ఆర్,బలరాం,ఆధ్వర్యంలో, 2026-2027 నూతన,ఆర్థిక సంవత్సరం పూజా కార్యక్రమంఉద్యో గులు ఏజెంట్ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఆర్,బలరాం,మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థకు భారతీయ జీవిత భీమా సంస్థ ఎల్ ఐ సి వెన్ను,ముకగా నిలుస్తున్న,సందర్భంగా ఎల్ ఐ సి సంస్థలో పని చేస్తున్న మనం అందరం ఎంతో గర్వించదగ్గ గొప్ప విషయం అని అన్నారు. గత సంవత్సరం,ఏజెంట్లు,స్టాఫ్ అందరి సహకారంతో మన బ్రాంచ్ టార్గెట్ ను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలని అన్నారు. మరియు ప్రతి ఒక్కరు జీవిత భీమా తీసుకోవాలని ఆపద కాలంలో కుటుంబానికి ఆర్థిక రక్షణగా ఉంటుందని అన్నారు. ఈ నూతన ఆర్థిక సంవత్సరం లో ఆ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదాలతో ఏజెంట్లు అందరూ మంచి వ్యాపారం చేయాలని సికింద్రాబాద్ డివిజన్ స్థాయిలో, భువనగిరి బ్రాంచ్ ను మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వర్ రావ్, ఎల్ ఐ సి ఉద్యోగులు, ఎల్ ఐ సి ఏజెంట్స్,సబ్ స్టాఫ్ పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండి నాజీమ్ఆధ్వర్యంలో ఘనంగా ప్రముఖ న్యాయవాది సామరాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**భువనగిరి, ఏప్రిల్ 15 సామాజిక తెలంగాణ** యాదాద్రి,భువనగిరి జిల్లా ప్రముఖ, న్యాయవాది కోర్టు గ్రంధాలయం కార్యదర్శి,సామ రాజేందర్,రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక జలీల్ పూర లో,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్ ఆధ్వర్యంలో వార్డు,ప్రజల మరియు,శ్రేయోభిలాషుల మధ్యన,బాణా సంచా,కాల్చి శాలువాతో,సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. అనంతరం చిన్నారులకు మిల్క్ శేక్ జ్యూస్ డబ్బాలను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు నాజీమ్ మాట్లాడుతూ,అన్న అంటే నేనున్నానని ఆపదలో ఆదుకునే,మంచి మనసున్న నాయకులు,ప్రముఖ న్యాయవాది మోటివేటర్ ఎంతో,మంది యువకులను రాజకీయం లో లీడర్లను తయారు చేసారని అదే విధంగా,న్యాయవాద వృత్తి లో తన వాక్చాతుర్యంతో తన వద్ద కు,వచ్చే కక్షిదారుల కేసులను గెలిపించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. లాయర్ అంటేనే ఆమ్మో ఎన్ని డబ్బులు తీసుకుంటాడో ఎన్ని వేల లక్షల,రూపాయలు ఖర్చు అవుతాయో అని భయపడే వారికి నిరు,పేద ప్రజలకు ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు. ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉండే ఇటువంటి న్యాయవాది సామరాజేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సదా,వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో,మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎండీ ఇస్తియాక్ అహ్మద్,మాజీ కౌన్సిలర్ నాజిమా సలావొద్దీన్ అజీజ్, కబీర్, అద్నాన్,సల్మాన్ జీషాన్ మొయిద్ ఖలీల్ ముస్తఫా అస్లాం అహెమద్ ఫుర్ఖాన్ సోహెల్, తయ్యాబ్,సత్తార్ తయ్యబ్,తైమూర్, జైద్ అసద్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## పట్టణ ప్రణాళిక - ప్రగతి పథం

**90 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈరోజు స్థానిక 9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో.**

**-ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మేయర్ డిప్యూటీ మేయర్లు పాల్గొన్నారు**



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** ఈరోజు పట్టణ ప్రణాళిక ప్రగతి పదం 90 రోజులు ప్రణాళికలో భాగంగా స్థానిక 9 వార్డ్ నీ సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినారు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య ఈరోజు డివిజన్ నీ సందర్శించారు. డివిజన్ లోని డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల , నిర్మాణం పై ఇతర అభివృద్ధి పనుల కోసం సమీక్షచడం జరిగింది. ఈ సందర్భంగా 9వ డివిజన్ కార్పొరేటర్ గ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి సమస్యను పరిష్కారించే దిశగా ముందుకు పోవడం

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

-నివాళులు అర్పించిన
యువ నాయకులు సేవర్తి మధు



**భువనగిరి,రూరల్ ఏప్రిల్ 15,సామాజిక తెలంగాణ**
డాక్టర్ భీమ్ రావు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వడపర్తి గ్రామం లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లు,అర్పించిన యువ నాయకులు సేవర్తి మధు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం,రచించిన గొప్ప మహా నేత అంబేద్కర్ అని అన్నారు.కుల వివక్ష లేకుండా అందరికి సమాన హక్కులు కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు యువత కూడా అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

## మహేంద్ర సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 15**
చౌటుప్పల్ మండలం లోని కుంట్ల గూడెం గ్రామంలో రైతులకు నూతన ఆధునిక వంగడాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా కుంట్ల గూడెం గ్రామానికి చెందిన సప్పిడి సత్తిరెడ్డి గారి వ్యవసాయ పొలంలో పది ఎకరాలలో ఎంపీ 30 33 మరియు కిరణ్ అనే రకాలను సాగు చేసి మంచి ఫలితాలను సాధించారు. పంటలో ఒక్కొక్క కంకిలో సుమారు 350 నుండి 400 గింజలు ఉన్నాయని ఎకరాకు 30 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులకు విశ్వాసం వ్యక్తం చేశారు. అది గుర్తించిన కంపెనీ ప్రతినిధులు సీనియర్ ఫ్యాక్టరీ మేనేజర్ బుర్ర అనిల్ గారి ఆధ్వర్యంలో రైతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు రఘునాథరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి మరియు వంద మంది రైతులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం డీలర్ కర్పూరి సైదులు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.


## చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పిల్లర్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 15**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పిల్లర్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జినీ నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ చౌటుప్పల్ మండల కౌన్సిల్ సమావేశం ఉడుత రామలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చౌటుప్పల మున్సిపాలిటీలో పాత ఎమ్మార్వో కార్యాలయం నుండి వలిగొండ రోడ్డు వరకు పిల్లర్లతో కూడిన బ్రిడ్జిని నిర్మిస్తున్నామని చెప్పి ఇప్పుడు పిల్లర్లతో కాకుండా మట్టికట్టతో బ్రిడ్జి నిర్మించి తంగడిపల్లి రోడ్డు మరియు వలిగొండ రోడ్డు వద్ద మాత్రమే పిల్లర్లు వేయడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. చౌటుప్పల్ బస్టాండ్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఇవ్వకపోవడం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి చౌటుప్పల్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీలో పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని అదే విధంగా ఈ పనులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి , మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, బత్తుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, రోషన్ గారి అంజయ్య, కుంటి పాపయ్య, దాసరి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రపంచంలో శాంతి నెలకొనాలి

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 15**
శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో విషు పూజ సందర్భంగా దేవాలయం మూలవిరాట్లకు పంచామృతాభిషేకంలు మరియు బొబ్బిళ్ల మురళి గురుస్వామి గారిచే మహా పడిపూజ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి గారు మాట్లాడుచు కేరళ రాష్ట్రంలో నూతన సంవత్సర ప్రారంభోత్సవం ఈ సందర్భంగా శబరిమల అయ్యప్ప దేవాలయంలో స్వామి వారికి ఉత్సవాలు నిర్వహిస్తరు లోక కళ్యాణం కోసం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం సర్వలోకాలపై ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతులు ప్రజలు సంతోషంగా ఉండాలని అమెరికా ఇరాన్ దేశాల యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలు భయాందోళన చెందుతున్నాయని ఇలా జరిగితే మూడో ప్రపంచ యుద్ధం రావడానికి అవకాశం ఉంటుంది అన్నారు ఈ యుద్ధాలు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దయవల్ల ఆగాలని ప్రపంచంలో శాంతి నెలకొనాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో



దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, కౌన్సిలర్స్ రాకేష్ రెడ్డి, ఆలే శ్రీలత చిరంజీవి, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, అంతటి రాము గౌడ్, గుత్తికొండ సుధీర్, కిలారి రమణ, పెద్దగోని రమేష్ గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, తోర్పునూరి నరసింహ గౌడ్, ఉష్కాగుల నాగరాజు గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, గుర్రం వెంకటేశం, గుండెబోయిన అంజయ్య, కాసోజు లింగాచారి, కాసోజు గోవర్ధన చారి, ఓర్సు రాజు, యజ్ఞమాచారి, కాసుల వెంకటేశం, కాసోజు మధు, దాచేపల్లి శ్రీనివాస్, పాశం కృష్ణ ,విరమళ్ళ యాదయ్య, గజ్జల భాస్కర్, వెల్తూరి రాజేష్ , కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
# మిర్యాలగూడ రూరల్ సిఐ నాగ దుర్గ ప్రసాద్

**ఏప్రిల్ 15(సామాజిక తెలంగాణా)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వార్షికోత్సవాలలో భాగంగా అరైవ్ -అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ మండలం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గ ప్రసాద్ హాజరయ్యారు. అతను సభ ను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో రోడ్డు యొక్క నియమాలను పాటించినట్లయితే ఉత్తమ పౌరులుగా ఎదగడంతో పాటు దేశ సర్వోన్నత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడిపడినట్లు అవుతుందని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున వారి నివాసంలో ఉన్నటువంటి తల్లిదండ్రుల నుండి మార్పు మొదలవ్వాలని ఆ మార్పుకు ప్రతి ఒక్కరు శ్రీకారం




చుట్టాలని తెలియజేశారు. వాడపల్లి ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేసినట్టు తెలియజేశారు. మైనర్లు వాహనాలు నడిపినట్లు అయితే వాహనదారుడు కఠినంగా శిక్షించబడును అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దామరచర్ల మండల విద్యాధికారి సైదా నాయక్ ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులు



చిన్ననాటి నుండి మంచి లక్షణాలు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలి అని తెలియజేశారు. అనంతరం సభకు హాజరైనటువంటి ప్రతి ఒక్కరి చేత వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి రోడ్డు భద్రత వార్షికోత్సవాలకు సంబంధించినటువంటి ప్రతిజ్ఞను చేయించారు.ఇట్టి కార్యక్రమంలోస్థానిక ప్రధానోపాధ్యాయులు మండల ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బస్సు డ్రైవర్లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రొపెసర్ గలన్న కు ఘనంగా సన్మానం - (ఎంజెపివిసి) వ్యవస్థాపకులు కేవీ నరసింహ






**మక్తల్ ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ)**
మక్తల్ నియోజకవర్గం బుధవారం ముడుమల గ్రామంలో పాలమూరు యూనివర్సిటీ ఫ్రొపెసర్ గలన్నకు ఎంజేపీవీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో 7 రోజుల వేసవి కాల ప్రత్యేక శిబిరం ముడుమాల్ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో బాగంగా గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత మరుగు దొడ్ల నిర్మాణం బాల్య వివాహల నివారణ అలాగే ప్రపంచాన్ని అబ్బురా పరిచే నిలువురాళ్ల సందర్శన వంటి కార్యక్రమలా పై ఏడు రోజుల వేసవి కాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది విషయం తెలుసుకొని ఎంజేపీవీసీ నాయకులు ముడుమాలకు చేరుకొని నిలువు రాళ్ల చరిత్ర పై అనేక విషయాలు చర్చించడం జరిగింది అనంతరం ఎంజేపీవీసీ నాయకులు ఫ్రొపెసర్ గలన్న కు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రపంచాన్ని అబ్బురా పరిచే నిలువు రాళ్ళ చరిత్ర పుస్తకం రచయిత అలాగే మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కెవి నరసింహ అశోక్ కుమార్ గడ్డం సిద్దప్ప శివ (ఎం ఏ)తెలుగు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజవంతం చేయడం జరిగిందని తెలిపారు

## రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంసెట్, నీట్, ఐఐటి ఉచిత కోచింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ మన్మధ కుమార్



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 15.**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాపింగ్ మాల్ కాంప్లెక్స్లో రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంసెట్ నీట్ ఐఐటి ఉచిత కోచింగ్ ఇస్తున్న సందర్భంగా ఈరోజు చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఇలాంటి ఉచితకు కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని చరవాణి ముఖ్యం కాదు చదువు ముఖ్యమని ఎంసెట్ లో మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు ఉచిత శిక్షణ ఇస్తున్న అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేష్ , ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు డి.శేఖర్ ను అభినందించారు. ఇంటర్మీడియట్ ఇంటర్మీడియట్ ఫలితాలు వెలుబడిన సందర్భంగా స్టేట్ ర్యాంకులు సాధించిన ఎంపీసీ విద్యార్థిని కే.శ్రీనిధి (994), కే. వైష్ణవి (992), బైపిసి విద్యార్థిని ఎన్, సునీత (985), జి .వైశాలి (983), మార్కులు సాధించిన విద్యార్థినులకు పూల బొకే ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.పేద విద్యార్థిని అయినా కే, వైష్ణవి కి పై చదువుల కోసం అయ్యే ఖర్చు రత్నం ఫౌండేషన్ బరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు, మల్లేష్ సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్, అధ్యాపకులు జి .మల్లయ్య , సన , సురేఖ , గణేష్ , శ్రావణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించండి".. విద్యార్థుల భావోద్వేగ

## పోస్ట్ కార్డ్ లేఖలతో రోడ్డు భద్రతపై చైతన్యం :వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన రెడ్డి

ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

పాఠశాలల వద్ద రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమాలు ... నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన రెడ్డి అధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ (అరైవ్ -అలైవ్ ) కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల భద్రతను పరిరక్షించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పాఠశాలలు, కాలనీలు, ప్రధాన చౌరస్తా, రహదారుల వద్ద , పలు పాఠశాలల్లో రోడ్డు భద్రతపై వద్ద విద్యార్థులు, పోలీస్ సిబ్బంది మానవ హారాలు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ అవగాహన సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, సురక్షితంగా రోడ్డు దాటే విధానం వంటి అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించి అవగాహన కల్పించారు. స్కూల్స్ లలో భద్రత, ప్రమాదాల నివారణ భాగంగా అవగాహనా కల్పించి విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టబడింది. విద్యార్థుల ద్వారా




తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై, ట్రాఫిక్ నిబంధనలపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టి ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులు వారి ప్రియమైన నాన్నగారికి, రోడుపై చాలా ప్రమాదాలు అవుతాయి. నాన్న హెల్మెట్ ధరించు మాకు తీసుకొనిరా. నాకు ఇంకా అమ్మకు కూడా హెల్మెట్ తీసుకు రా అని లేఖల ద్వారా విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సీఐ



ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆటో లలో ఓవర్ లోడ్ ,పాఠశాల వాహనాల్లో అనుమతికి మించిన విద్యార్థులను తరలించడంపై తనిఖీలు , మైనర్ డ్రైవింగ్, చిన్నపిల్లలతో ట్రిపుల్ రైడింగ్, వంటి కేసులపై చలాన్లు విధించబడ్డాయి. పాఠశాలల సమీపంలో అతివేగంగా వాహనాలు నడపడం, పిల్లలు, రైడర్లు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై అవగాహనా కల్పించారు ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమాలలో గోదావరిఖని వంట ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐ రమేష్, అనూష, తదితరులు పాల్గొన్నారు

# "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం

**-పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**-'రోడ్డు భద్రత అందరి బాధ్యత నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చు" జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ )

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం మూడవ రోజు గా పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో నల్లగొండ జిల్లాలో ప్రతి






సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని అన్నారు. అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగించడం స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశం ఇచ్చే విధంగా మునుగోడు క్రాస్ రోడ్డులో హ్యూమన్ చైన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే లక్ష్యాన్ని వెల్లడించారు. రోడ్డు భద్రత నియమాలను పైన మరియు తల్లితండ్రులకు హెల్మెట్ పైన అవగాహన కల్పిస్తూ లేఖలు రాసిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్. ఐ లు గోపాల్ రావు, సతీష్,ఇతర పోలీస్ అధికారులు, స్కూల్ ప్రిన్సిపాల్ బాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.

# నల్లంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**-గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం**

**-నల్లంపల్లి తాజా మాజీ సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పటేల్**





సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు ఏప్రిల్ 15

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో నూతనంగా సీసీ రోడ్డును కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న వీధిలో ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభించారు ఈ సందర్భంగా తాజా మాజీ సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. దశల వారీగా గ్రామంలోని అన్ని వీధులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు నిర్మాణంతో బురద సమస్య తీరిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పటేల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మనయ్య, ఉపసర్పంచ్ కల్పన రమేష్, యాదయ్య, వై అంజయ్య, బసంతి పటేల్, వై నర్సింలు, జి బసంతి, వార్డ్ సభ్యులు శామ్,నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పైప్ లైన్ లీకేజీలకు మరమ్మతు పనులు

**-16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



మక్తల్ ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ)

మక్తల్ మున్సిపాలిటీలోని 16వ వార్డు బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి ఇతర వార్డులకు తాగునీటిని పంపింగ్ చేసే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడగా వాటికి సంబంధించి మరమత్తు పనులను 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని బుధవారం పర్యవేక్షించారు ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ 16వ వార్డుకు సంబంధించినవే కాకుండా ఇతర వార్డులకు సైతం మంచినీటి సరఫరా జరిగే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడితే బాధ్యతగా తీసుకొని మున్సిపాలిటీ సిబ్బందితో సమన్వయం చేసుకొని లీకేజీల మరమ్మతులు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టామని అన్నారు వాస్తవాలు తెలుసుకోకుండా తమ మీద బురద జల్లడం పద్ధతి కాదని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటున్నామని 16వ వార్డు ప్రజలకు అందరికీ ఇ విషయం తెలుసని చురకలంటించారు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 16వ వార్డుకు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో తీసుకెళు న్నామని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్ మార్కెట్ డైరెక్టర్ శాలం ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా వల్కి దిలీప్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 15

యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశగా చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన వల్కి దిలీప్‌ను ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఈ బాధ్యతలు నాపై ఉంచిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇన్‌చార్జ్‌లు దుబ్బాక చంద్రిక పాలడుగు నాగార్జున, అలాగే మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి గార్లకి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. రాబోయే రోజుల్లో ప్రతి యువకుడు ముందుకు వచ్చి పార్టీ బలోపేతానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను.

# పవిత్ర మక్కా యాత్రకు వెళుతున్న యాత్రికులకు జలీల్ పుర మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

భువనగిరి,ఏప్రిల్ 15 సామాజిక తెలంగాణ

భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మజీద్ కమిటీ,ఆధ్వర్యంలో పవిత్ర మక్కా,యాత్రకు వెళు తున్న యాత్రికులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు,ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మక్కా యాత్రకు వెళుతున్న యాత్రికులకు వారు చేసే ప్రార్థనలో,ఎలాంటి పొర పాటులు మరియు అవకత వకలు జరగకుండా ఉండ టానికి,వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,ఈ సందర్భంగా అన్నారు. యాత్రికులు మా ప్రార్థనలో దేశం యొక్క సమైక్యత అభివృద్ధి మరియు శాంతి నెలకొల్పాలని,అల్లాతో ప్రార్థన చేయాలని వారు ఈ సందర్భంగా అన్నారు. అనంతరం యాత్రికులను శాలువా మరియు పూల దండతో ఘనంగా సన్మానిం చడం జరిగింది. ఈ కార్య క్రమంలో



మజీద్ కమిటీ సభ్యులు,ముస్తాఫ్ చౌదరి, అత ఉర్ రహమాన్ షకీల్ ముస్తఫా ఖాదిరి కాజమ్ అహ్మద్,షేక్ మీరా చౌదరి, సాదేఖ్ అలీ ఇక్బాల్ అహ్మద్, రహీంఉద్దీన్ మోహి ఉద్దీన్ ఆదిల్ సుజావుద్దీన్,ఇసాఖ్ తదితరులు పాల్గొన్నారు.లి

# రావుస్ విద్యాసంస్థల చైర్మన్ ప్రభాకర్ రావు గారి నేతృత్వంలో

**-రావుస్ ఎన్టిపిసి లో ని సిబిఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో అడ్మిషన్లు జరుగుచున్నవి సంప్రదించవలసింది ప్రిన్సిపాల్ రమేష్**




ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

గోదావరిఖని ఎన్టిపిసి లోని రావుస్ సిబిఎస్ ఐఐటి ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ (బ ని) ఇంటర్నేషనల్ స్కూల్ లో వచ్చే విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుచున్నవి కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు త ు ు ౦ ు ు సద్వినియోగపరుచుకోగలరు ఎన్ టి పి సి లో రావుస్ విద్యాసంస్థలు అదనాతన భవనంలో విశాలమైన తరగతి గదుల లో నూతన విద్యా విధానాలతో పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించే ఉపాధ్యాయులు రావుస్ స్కూల్ డైరెక్టర్ ప్రభాకర్ రావు గారి సారథ్యంలో నిర్వహించే విద్యాసంస్థ లో అడ్మిషన్లు జరుగుతున్నది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగపరచుకోగలరని మనవి.

# దక్షిణాదికి అన్యాయం జరిగితే సహించం

**- గుత్తా సుఖేందర్ రెడ్డి**



నల్గొండ బ్యూరో ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ)

ఆయన వ్యాఖ్యలు రా బోయే రోజుల్లో రాష్ట్రానికి ఏ మార్గం చూపుతాయోనన్న ఆసక్తి నెలకొంది.కేవలం జనాభా ఆధారంగా మాత్రమే డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో కేంద్రం సీట్లను 50 శాతం పెంచే ఆలోచన లో ఉందని చెప్పారు. మరోవైపు, జనాభా ం జీఎస్టీ కలిపి లెక్కించా లని రాష్ట్రాలు సూచిస్తు న్నాయని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకూడ దని పలు రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయని, జమిలీ ఎన్ని కలు జరిగితే దేశం రెండు విడతలుగా ఎన్నికలకు వెళ్లే అవ కాశముందని సూచించారు. తె లంగాణలో సుమారు 20 ల క్షల మంది వలస కూలీలు పనిచేస్తు న్నారని, ఇది రాష్ట్ర ఆ ర్థిక వ్యవస్థ లో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పా రు.రాజకీయాల్లో డబ్బు ప్రవాహం త గ్గించకపోతే, భవిష్యత్‌లో సామాన్యుడు పోటీ చేయడం కష్టమవు తుందని గుత్తా హె చ్చరించారు. అ ధికార పార్టీలో అసంతృప్తి సహజ మని, బి ఆర్ఎస్ మళ్లీ టిఆర్ఎస్‌గా మారుతుందనే ప్రచారం జరుగు తుందని తెలిపారు. పేరు మార్పుపై ఆత్మపరిశీలన అవసర మని సూచించారు.రైతులకు ఊరటగా ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు లేవని చెప్పా రు. సన్నధాన్యం సేకరణ సాఫీగా సాగుతోందని, మి ల్లులను మూసివేయించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కేం ద్రం 20 శాతం బాయిల్డ్ రైస్, 80 శాతం రారైస్ కోరుతుం టే, మి ల్లర్లు మాత్రం బాయిల్డ్ రైస్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారని, వే సవిలో రారైస్ సేకరణలో నష్టాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.ఏఎమ్మార్పీ కింద 4000 క్యూసెక్కు ల నీరు రావా ల్సి ఉండ గా ప్రస్తుతం 2400 క్యూసెక్కులు మాత్రమే వ స్తు న్నాయి. సాగునీటి కాలువలను విస్తరించడం ద్వారా రైతు లకు మరింత లాభం చేకూరుతుందని సూచించారు.

# రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలో




సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్15

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో 99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ అనే అంశంపై డ్రాయింగ్ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మతిన్, కీర్తన, అభిత, ప్రేమ, విష్ణు గెలుపొందారు. అనంతరం పాఠశాల ముందు ఉన్న రోడ్డుపై జిబ్రా క్రాసింగ్ వేశారు. గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు దోమ మండల ఎంపిడిఓ గ్యామా, ఎస్సై వసంత్ జాదవ్, విద్యాధికారి వెంకట్, గ్రామ సర్పంచ్ విజయపవన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, గ్రామ కార్యదర్శి మీనా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ప్రాణదాతలుగా మారిన యువత

**-తలసేమియా చిన్నారుల కోసం 'సేవ్ ఎర్త్ ఫౌండేషన్' రక్తదాన శిబిరం**



హైదరాబాద్, ఏప్రిల్ 14, సామాజిక తెలంగాణ:-

నిరుపేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగ పోరాటం చేస్తే.. నేడు ఆయన జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు నగర యువత ప్రాణదాతలుగా నిలిచారు. కామినేని హాస్పిటల్స్, తుమ్మల విజయకాంత్ బృందం సహకారంతో 'సేవ్ ఎర్త్ ఫౌండేషన్' (సెఫ్ ఎన్జీఓ) హైదరాబాద్ మల్కాజిగిరి యునైటెడ్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ భారీ రక్తదాన శిబిరం సామాజిక బాధ్యతకు అద్దం పట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ మూగ జయశ్రీ కార్యక్రమ నిర్వాహకులతో కలిసి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... "తలసేమియా చిన్నారులకు రక్తం ఒక మందు కాదు, అది వారి శ్వాస. బాబా సాహెబ్ చూపిన సేవా మార్గంలో నడుస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరూ నిజమైన హీరోలు" అని కొనియాడారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సురేందర్ మాట్లాడుతూ... తలసేమియా బాధితులకు రక్తదానం అనేది కేవలం సహాయం మాత్రమే కాదని, అది వారి జీవిత కాలాన్ని పొడిగించే మహత్తర యజ్ఞమని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని కేవలం వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించాలన్న సంకల్పంతోనే ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి అండగా నిలిచిన కామినేని హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, తుమ్మల విజయకాంత్ అందించిన సహకారం అమూల్యమని డాక్టర్ టి. సురేందర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవలు, సాంకేతిక సహకారం వల్లే ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో నగర యువత పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ టెక్నికల్ డైరెక్టర్ నీలం సురేష్, వైభవ్, కామినేని డాక్టర్లు, పీఆర్వో యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణరావు



జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జువ్వాడి కృష్ణరావు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన మక్కల సంచులను త్వరగా లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బుస రాజేష్, ఎలిసే రాజు, గూడ ఐలాపూర్ భూమారెడ్డి, గూడ రాజారెడ్డి, పిట్టల వంశీ, కళ్లెం సత్యరెడ్డి, రెబ్బటి శేఖర్, తిమ్మని రాములు, వల్గొట్ నరేష్, బజ్జి సంజీవ్, కనుక జగన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమానవుడు.డాక్టర్.బి. ర్. అంబేద్కరుడు

**-అణగారిన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**
**-వేల్పుగొండ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మనుషులలోని అసమానతలను మాన్పిన వైద్యుడు.. కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు!....నీ కలం నుండి జారిన అక్షరం – ఒక ఆయుధం..., నీ రాజ్యాంగం అందించిన హక్కు – ఒక కవచం.

చదువే నాగరికతకు ప్రాణమని చాటిన మేధావి, సామాజిక న్యాయమే ధర్మమని నడిచిన పంథా నీది...నీవు కేవలం చరిత్ర పుటల్లోని వ్యక్తివి కాదు.. రేపటి తరాలకు ధైర్యాన్నిచ్చే నిత్య స్ఫూర్తివి.జై భీమ్! భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, మరియు చత్రపతి శివాజీ యూత్ అతిథిగా హాజరై బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది , ఆయుర్వేదిక్ డాక్టర్, అంబేద్కర్ సిద్ధాంతాలను యువతకు వివరించాలి . సమాజంలో ఇంకా పేరుకుపోయిన అసమానతలను తొలగించడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సభలో పలు గ్రామస్తులు మరియు ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమాజంలో ఎన్నో అవమానాలు భరించి చదువు అనే జ్ఞానంతోనే సమాజంలో గుర్తింపుంటుందని భావించి ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అత్యధిక డిగ్రీలు పొందినటువంటి మహనీయుడు ప్రపంచ జ్ఞాని అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కొన్ని సందర్భాల్లో విద్య నేర్పిన గురువుల చేతనే ఎన్నో అవమానాలకు గురై, చిన్ననాటి నుంచి ఎంతో బాధపడుతూ సమాజానికి ఏదైనా చేయాలి ఈ అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలి నాకు జరిగే ఈ అవమానాలు ఇక ముందు ఎవ్వరికీ జరగకూడదని భావించి నిరంతర కృషి,పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి గా సేవలందించిన గొప్పఘనుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసు, ఉప సర్పంచ్ మూడపక్కిరి సుధాకర్ వార్డు సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనందం, ఉపాధ్యక్షులు, ముత్యం కార్యవర్గ సభ్యులు, చక్రపాణి, వసంత్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**-రూ.10.50 కోట్లతో 50 పడకల కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం.**

**-నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన.**





కల్లూరు (ఏప్రిల్ 15) సామాజిక తెలంగాణ.

ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం , నారాయణపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి, 10 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్, వైద్య సేవలు, మౌళిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని తెలిపారు. 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, విద్యుత్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా పులిగుండాల ప్రాజెక్టును అభివృద్ధి చేస్తాం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**పులిగుండాల ప్రాజెక్ట్ పరిసరాల్లో కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు మంజూరు.**

**కనకగిరి హిల్స్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి.**

**పర్యాటకుల సౌలభ్యం కోసం డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి.**

పెనుబల్లి (ఏప్రిల్ 15) సామాజిక తెలంగాణ.

పెనుబల్లి మండలం బ్రాహ్మల్ల కుంట గ్రామంలో పులిగుండాల ట్యాంక్ వద్ద పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి, పరిశీలించిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటిలి పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంట గ్రామంలోని పులిగుండాల ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్, వాటర్ ఫాల్స్, జంగిల్ సఫారీ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ అందమైన ప్రదేశాన్ని పరిచయం చేసిన స్థానిక ఎమ్మెల్యే, డి.ఎఫ్.ఓ. లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, తెలంగాణలోని ప్రకృతి సౌందర్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కనకగిరి హిల్స్ అభివృద్ధిని తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పులిగుండాల ప్రాజెక్ట్ నీటి పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పనుల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే కాలపట్టికను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.పర్యాటకులు ఈ ప్రాంతానికి సులభంగా చేరుకునే విధంగా డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనకగిరి హిల్స్ వంటి అందమైన ప్రాంతాలను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎకో టూరిజం క్రింద రాష్ట్రంలో టాప్ 3 గమ్యస్థానాలలో ఒకటిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించిందన్నారు. అలాగే ఈ ప్రాంతానికి వెళ్లే యాక్సెస్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించి మిగిలిపోయిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను ప్రస్తుత ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఆ ప్రాజెక్ట్ నుండి ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చి నిరంతర నీటి సరఫరా కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి, సాధ్యమైతే ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ చెట్లు లేకుండా జీవనం సాధ్యం కాదని, మనిషి జీవితం చెట్లపై ఆధారపడి ఉందని తెలిపారు. మనకు అవసరమైన ఆక్సిజన్ చెట్ల నుంచే లభిస్తుందని, మనిషి అవసరాలకు ఉపయోగించే మంచం వంటి అనేక వస్తువులు కూడా చెట్ల నుంచే వస్తాయని తెలిపారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం, మంత్రులు ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కనకగిరి హిల్స్‌కు ఎకో టూరిజం క్రింద నిధులు, నీలాద్రి హిల్స్‌కు దేవాలయ పర్యాటక అభివృద్ధి క్రింద నిధులను డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. మన చుట్టూ ఉన్న అందమైన ప్రకృతిని కాపాడేందుకు అధికారులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, మన సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండ భీమనపల్లి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్







దేవరకొండ/ సామాజిక తెలంగాణ/ ఏప్రిల్ 15,

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో బుధవారము జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ వడ్ల కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టబడి ఉందని, రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఎమ్మెల్యే అన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కొన్ రెడ్డి శ్రీనివాస్ పంచాయతి సెక్రటరీ శ్రీకాంత్ ఉప సర్పంచ్ కో ఆప్షన్ సభ్యులు గ్రామ వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన తీగల విక్రమ్ తల్లి ఇటీవల మరణించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. విక్రమ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు భూస రాజేష్, నాయకులు ఎలిసే రాజు, గూడ ఐలాపూర్ భూమారెడ్డి, గూడ రాజారెడ్డి, పిట్టల వంశీ, కళ్లెం సత్యరెడ్డి, రెబ్బటి శేఖర్, తిమ్మని రాములు, వల్గొట్ నరేష్, బజ్జి సంజీవ్, కనుక జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండలంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం: ఎస్ఐ కె. లింగారెడ్డి







సామాజిక తెలంగాణ/ నాంపల్లి:

-నాంపల్లి పోలీస్ స్టేషన్స్ రోడ్డు భద్రత ఉత్స వాల సంద ర్భంగా మంగళ వారం నాంపల్లి మండల పరి ధిలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి ఎస్ఐ కే లింగారెడ్డి ఆధ్వ ర్యంలో ప్రమాదాలు జరిగే అవకాశమున్న రహదారుల మూలమలు పుల వద్ద సూచిక బోర్డులు (సైన్ బోర్డులు) మరియు వేగ నియంత్రణ స్టాపర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్లపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా జాగ్ర త్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రయాణించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# పోషణ పక్వాడ తల్లి మరియు శిశు పోషణ



సామాజిక తెలంగాణ పీఏ పల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 15

పోషణ పక్వాడ కార్యక్రమం ఏప్రిల్ 9 ఏప్రిల్ 23 పీఏ పల్లి మండలం పరిధిలోని అంగడిపేట ఎక్స్ రోడ్ నందు పోషక పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సంవత్సరం ప్రధాన ఉద్దేశం శిశువుల తొలి ఆరు సంవత్సరాల లో మెదడు అభివృద్ధి మరియు పోషణ పై దృష్టి చెందడం తల్లి మరియు శిశు పోషణ 0.3 మూడు సంవత్సరాల పిల్లల్లో మెదడు అభివృద్ధి ప్రేరణ 3.6 సంవత్సరాల పిల్లలు ఆటల ద్వారా విద్య స్క్రీన్ టైమ్ తగ్గించడంలో తల్లిదండ్రుల సమానమైన పాత్ర పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా ఈరోజు పిల్లల అభివృద్ధి మైళ్ళు రాళ్ల గుర్తుపై అవగాహన కల్పించడం జరిగింది 3.6 పిల్లల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది పిల్లలు వయసుకు అనుగుణంగా ఎదగడం మూడు ముఖ్యంశాలు మాట కదలికలు స్పందన ఇవి లేకపోతే వెంటనే స్పందించాలి పిల్లలతో ఎక్కువగా మాట్లాడాలి ఆటలు ఆడించాలి ప్రేమగా చూసుకోవాలి పోషకాహారం ఇవ్వాలి టీవీ మొబైల్ ఎక్కువగా చూపించరాదు అని ఈ కార్యక్రమంలో ఉద్దేశించి కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ అధికారిని ఎండి.ఖాకీజా బేగం మాట్లాడుతూ తల్లులకు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంగడిపేట గ్రామ సర్పంచ్ రామవరం చిరంజీవి,ఏసి డిపిఓ శాంతి,సూపర్వైజర్ జె.రజిత,అంగన్వాడీ టీచర్ తల్లిదండ్రులు ఏఎన్ఎం ఉమారాణి,ఆశా కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బైసాఖీ వేడుకలలో 3000 మందికి ఆరెంజ్ జ్యూస్ ను పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు దేవులపల్లి రవికిరణ్, శ్రీకాంత్ యాదవ్



ఏప్రిల్ 15 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)

బైసాఖీ అనేది సిక్కులు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవి కిరణ్ అన్నారు మంగళవారం అమీర్పేట్ గురుద్వార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైసాఖీ వేడుకలలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి రవి కిరణ్ శ్రీకాంత్ యాదవ్ సంయుక్తంగా కలిసి సుమారు 3000 మందికి పైగా ఆరెంజ్ జ్యూస్ ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా దేవులపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ సిక్కు మతంలో ఖల్సా పంత్ స్థాపనకు గుర్తుగా ఆనందంగా ఉత్సాహంగా జరుపుకునే గొప్ప పండుగని అన్నారు ఈ వేడుకలకు వేలాదిమంది నగరం నుంచి సోదర సోదరీమణులు పాల్గొనడం విశేషం అని అన్నారు ఈ వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ ,బ్రహ్మయ్య, రాజేశ్వరరావు, పద్మావతి, కృష్ణ యాదవ్, సత్యనారాయణ యాదవ్, అవినాష్ యాదవ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు




జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు వనజ ఆధ్వర్యంలో టిబి క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గా కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా డిజిటల్ మొబైల్ ఎక్స్రే మిషన్ సహాయం తో. 78 మందికి పరీక్షలు నిర్వహించారు. దగ్గు జ్వరం బరువు తగ్గడం ఆకలి లేకపోవడం వంటి టీబీ అనుమానిత లక్షణాలు కలిగిన రోగులను తేమడ పరీక్షలు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా వర్కర్లు ఎస్ టి ఎస్ ఆంజనేయులు రేడియోగ్రఫరూ వికాస్, డిపిఎం హరీష్, పాల్గొన్నారు.

# రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్

**-రావూస్ విద్యాసంస్థల చైర్మన్ ప్రభాకర్ రావు గారి నేతృత్వంలో ఎన్టిపిసి లోని అక్షర సిబిఎస్ఇ ఇంటర్నేషనల్ స్కూల్ లో అడ్మిషన్లు జరుగుచున్నవి.**




ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే పటిష్టమైన పునాది చాలా అవసరం. ఈ దిశగా, మా అక్షర Rao□s International School విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతోంది. CBSE సిలబస్‌తో పాటు, IIT & NEET వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన ఫౌండేషన్‌ను చిన్న తరగతుల నుంచే అందిస్తున్నాం. విద్యార్థులలో కాన్సెప్ట్ క్లారిటీ పెంపొందించే విధంగా ప్రత్యేక అకాడమిక్ ప్రోగ్రామ్స్‌ను రూపొందించాం. అత్యాధునిక ల్యాబ్స్, ప్రాక్టికల్ ఆధారిత బోధన, కోడింగ్ & డీకోడింగ్ వంటి స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా విద్యార్థులకు పరిచయం చేస్తున్నాం.అదేవిధంగా, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, లీడర్‌షిప్ లక్షణాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని విధాలుగా ప్రోత్సహిస్తాం.మా అనుభవజ్ఞులైన టీచర్స్ బృందం ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారికి సరైన మార్గదర్శనం చేస్తుంది. క్రమబద్ధమైన పర్యవేక్షణతో పాటు, తల్లిదండ్రులతో నిరంతర కమ్యూనికేషన్ కొనసాగిస్తాం. Admissions Open □|□-ప్రైమరీ నుండి హై స్కూల్ వరకు అడ్మిషన్స్ కొనసాగుతున్నాయి. మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటే, ఈరోజే మా స్కూల్‌ను సందర్శించండి. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. Rao□s International School -- మీ పిల్లల విజయం మా లక్ష్యం.

# ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**-నూతన విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి శంకుస్థాపన.**

**- రూ.7.50 కోట్లతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం.**

పెనుబల్లి (ఏప్రిల్ 15), సామాజిక తెలంగాణ.

టీజీ ఎన్పిడిసిఎల్ పెనుబల్లి, తల్లాడ ఉత్పత్తి, నిర్వహణ కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పెనుబల్లిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటి. ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి టీజీ ఎన్పిడిసిఎల్ ద్వారా పెనుబల్లి మండలం తుమ్మలపల్లిలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతు కేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పెనుబల్లిలో రూ.7 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం, విద్య రంగాలను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నూతనంగా చేపట్టిన సబ్‌స్టేషన్ల నిర్మాణం, మరమ్మత్తు కేంద్రాల ద్వారా వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు ప్రస్తుత సబ్‌స్టేషన్లపై ఉన్న ఓవర్ లోడ్ తగ్గుతుందని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా వేలాది మంది వినియోగ దారులకు ప్రయోజనం కలగడంతో పాటు విద్యుత్ వోల్టేజ్ నియంత్రణ, పవర్ ఫ్యాక్టర్ మెరుగుదల సాధ్యమవుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యుత్ రంగంలో చేపడుతున్న సబ్‌స్టేషన్లు, మరమ్మత్తు కేంద్రాల నిర్మాణం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతాయని, వేసవిలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు. ఆరోగ్య, విద్య రంగాల బలోపేతంతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతా యని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, డి.ఎం అండ్ హెచ్.ఓ. డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# గోదావరిఖనిలో చలివేంద్రం ప్రారంభం: ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం - మేయర్ మహంకాళి స్వామి

**-ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ మహంకాళి స్వామి విచ్చేసిన**

ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అనంతరం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినటువంటి విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ౘ ప్రొఫెషనల్స్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ఎండాకాలంలో ఇలాంటి



సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టే విధంగా స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాలని ప్రజలు ఈ ఎండాకాలంలో ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేసినారు.. ఇంకా ఈ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నవీన్ . కార్పొరేటర్లు కజాపురం రాజేందర్ .సత్య ప్రసాద్ . విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ౘ ప్రొఫెషనల్ రామగుండం నియోజకవర్గం సంఘం అధ్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి చార్యులు. ప్రధాన కార్యదర్శి. పానుగంటి స్వామి. ఉపాధ్యక్షులు కత్రోజు మోహన్ కోశాధికారి మారుతి. బసవత్తుల రామయ్య. రవీంద్ర చారి. కాసర్ల ఆనంద్. బసవపత్రి వెంకటేశ్వర్లు. వెంకటేశ్వర్లు. మన్మయ సంఘం చిన్నోజు నారాయణ. బులియన్ గుగ్గిళ్ళ రవీంద్ర చారి. తదితరులు .

పానుగంటి అధ్యక్షులు అధ్యక్షులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాలలో భారీ పెట్టుబడులతో ప్రజలకు మెరుగైన సేవలు .డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**సత్తుపల్లి నియోజకవర్గంలో ఒకేరోజు మూడు ఆసుపత్రులు ప్రారంభం.**

**రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 14 వేల అదనపు స్పెషాలిటీ పడకల ఏర్పాటు లక్ష్యంగా చర్యలు.**

**జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం.**

**ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిన ప్రభుత్వం.**

**నిలిచిపోయిన ఆసుపత్రులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం.**

**సత్తుపల్లిలో నిర్మించిన ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రినీ ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటి**





సత్తుపల్లి (ఏప్రిల్ -15), సామాజిక తెలంగాణ. విద్య, వైద్య రంగాలలో భారీ పెట్టుబడులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లిలో 34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్ 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు నేడు ఇదే నియోజకవర్గంలో ఒక 50 పడకల ఆసుపత్రి, మరో 30 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం, విద్యుత్ శాఖకు సంబంధించి పలు విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎకో టూరిజం ప్రాంతాన్ని పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. నేడు ప్రారంభమైన ఆస్పత్రులు ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్య, వైద్య రంగాలపై అధికంగా పెట్టుబడి పెడుతూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు 14 వేల అదనపు పడకలు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలు కూడా విద్య అందుకోవాలని లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. డిజిటల్ విద్యా, క్రీడలు, కల్చరల్ యాక్టివిటీస్ అందుబాటులో ఉండేలా ఆ స్కూల్స్ నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్ లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జెస్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షలకు పైగా విద్యార్థుల కోసం రాబోయే జూన్ 2 నుంచి అల్పాహార పథకం ప్రారంభిస్తామని తెలిపారు. నైపుణ్య విద్య ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను మంజూరు చేసి యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అడ్వాన్స్ సెంటర్ లను దానికి అనుబంధంగా చేయడం చేస్తున్నామని అన్నారు. ఏటీసీ సెంటర్లలో వివిధ కోర్సులు చేసే విద్యార్థులకు ప్రతినెల 2 వేల రూపాయల స్కాలర్షిప్ అందిస్తుందని అన్నారు.

మన విద్యార్థులకు ఇక్కడే కాకుండా విదేశాలలో కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా టామ్ కామ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆహార కొరత లేకుండా కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ప్రతినెలా సరఫరా చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ ఆధారితమైన జిల్లా అని, ఇక్కడ రైతుల కోసం గత కాంగ్రెస్ హయాంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఆయకట్టు తీసుకొని వచ్చామని, నేడు మన ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున నీటి వసతి కల్పించడం కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టిందని, ప్రస్తుతం జిల్లాలో 3,40,000 ఎకరాలకు ఆయకట్టు ఉంటే, అదనంగా మరో 3 లక్షల 16 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు నీరు అందించేందుకు ప్రభుత్వం 2500 కోట్లు విడుదల చేశామని అన్నారు. మన రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. పేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నేరుగా 5 లక్షల రూపాయలు విడుదల చేస్తుందని, దేశంలో ఎక్కడ ఇటువంటి పథకం అమలులో లేదని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పురోగతి ఆధారంగా ప్రతివారం నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. పులి గుండాల చెరువు , కనికగిరి హిల్స్ ప్రపంచ టూరిజం స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైద్యానికి, విద్యకు ఎటువంటి లోటు రాకూడదనీ, ధనికులకు ఎటువంటి వైద్యం, విద్య అందుతున్నాయో, అటువంటి విద్య, వైద్యం పేదలకు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా పేదవాడే ప్రభుత్వానికి లోకమని భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. దివంగత నేత వైయస్సార్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గత పాలకులకు చిత్తశుద్ధి లేని కారణంగా పేదలు వైద్యం కోసం అనేక అవస్థలు పడ్డారని మంత్రి తెలిపారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం నూతన ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలను కాగితాలకే పరిమితం చేస్తే తాము వాటిని వేగవంతంగా పూర్తి చేసి పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన మూడు ఆసుపత్రులను వేగంగా పూర్తి చేసి నేడు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేస్తున్నామని, కల్లూరు లో 50 పడకలు, పెనుబల్లి 30 పడకలు, సత్తుపల్లి లో 100 పడకల ఆసుపత్రులు నేడు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్యుల కొరత తగ్గించేందుకు వెంటనే అవసరమైన నియామక ప్రక్రియ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్లు ఖర్చు చేస్తూ దాదాపు 25 ఎకరాల విస్తీర్ణంలో 2500 మంది వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇండియా సమీకృత గురుకులాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసామని ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూనే అదనంగా సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు జారీ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు తప్ప పేదలకు ఇండ్లు కట్టలేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, త్వరలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు రాజకీయాలకతీతంగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 64 కోట్ల వ్యయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నేడు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. సత్తుపల్లి, అశ్వారావు పేట, సమీపంలోని ప్రాంత ప్రజలకు ఇక్కడి 100 పడకల ఏరియా ఆసుపత్రి ఉపయోగ పడుతుందని అన్నారు. సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, కార్పొరేట్ దీటుగా అనేక సేవలు అందిస్తామని అన్నారు. మంత్రి వర్యుల ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ పద్ధతిన వైద్యుల భర్తీ పూర్తి చేసి ఖాళీ లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఒకే రోజు 3 ఆసుపత్రులను సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు నామమాత్రపు నిధులు కేటాయించి నిర్మాణాలను మధ్యలోనే వదిలేస్తే, ప్రజా ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అధునాతన వసతులతో ఆసుపత్రులను పూర్తి చేసి ప్రారంభించింది అని అన్నారు. విద్యా, వైద్య రంగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. గతంలో దయాలసిస్ 5 పడకలు మాత్రమే ఉండేవని నేడు వాటిని 10 పడకలకు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సత్తుపల్లి ఆసుపత్రి వైద్యుల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, వివిధ ప్రత్యేక వైద్యులు కూడా సత్తుపల్లి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సలు ఇకనుంచి సత్తుపల్లి నుంచే అందుబాటులో ఉంటాయని, ఈ ఆసుపత్రి ప్రారంభించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు .

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వేగవంతం

**-ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ లైన్ల పనులు పరిశీలించిన అధికారులు**



మక్తల్ ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ) మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు జోరుగా సాగుతున్నాయి. బుధవారం రోజు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆవరణలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతోపాటు 11 కెవి విద్యుత్ లైన్ పనులను డిఈ గంగాధర్ ఏఈ రామకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా విద్యుత్ లైన్ పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి సంబంధించి ఎడ్యుకేషన్ బ్లాక్ లకు సంబంధించిన పనులు జోరుగా సాగుతున్నాయని ఏడాది సమయంలోపు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్ తెలిపారు కార్యక్రమంలో గుంతలి రవి మెగా కంపెనీ అధికారులు నిరంజన్ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఫారెస్టు డిజిఎం కరుణ పార్వతి గార్ల 25 వసంతాల పెళ్లిరోజును పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన కూతురు తరణి తేజ కుమారుడుశంకర్ తీర్థ.




ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ సింగరేణి ఆర్జీ వన్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డీజీఎం ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి (( కరుణ పార్వతి)) 25 వ వసంతాల పెళ్లిరోజు శుభాకాంక్షలు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటూ. అమ్మ నాన్నల పెళ్లిరోజును పురస్కరించుకొని కుమారుడు కూతురు మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టి ఎంతోమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించినారు వారి ప్రేమ ఆప్యాయతలు పొందినారు.

## సుప్రీం కోర్టు దళిత క్రైస్తవులకు ఇచ్చిన తీర్పును తొలగించాలి.




ఆర్మూర్,ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ): దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీలుగా వర్తించరని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం దళితులకు అన్యాయం చేయడమేనని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అష్ట అధ్యక్షుడు డాక్టర్ అశోక్, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సి హోదా రద్దు చేయడం పై సుప్రీంకోర్టు పునఃసమీక్షించాలని కోరారు. మతం వేరు కులం వేరు అని ఈ రెండింటిని వేరువేరుగా చూడాలన్నారు. క్రైస్తవ మతంలోకి మారితే దళితులకు ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం వలన అణగారిన దళితులకు అన్యాయం జరిగినట్లని పేర్కొన్నారు. హిందువులలోని ఇతర కులస్తులు క్రైస్తవ మతంలోకి మారిన బీసీలుగానే పరిగణలోకి తీసుకుంటారని చెప్పారు. దళితులు మతం మారితేనే ఎస్సి హోదా పోతుందా అని వారు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు మత స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని చెప్పారు. దళితులు కాకుండా ఇతరులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని చెప్పారు. మతం,కులాలు వేరు కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ చట్టాలను వర్తింపజేయాలన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఇచ్చిన తీర్పును తొలగించాలని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. దేవరాం, ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ మండల చైర్మన్ మూగ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను తొలగిస్తామనడం సమంజసం కాదన్నారు. అగ్రవర్ణాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అణగారిన వారిని రిజర్వేషన్లు తొలగిస్తే సమిష్టిగా ఉండి ఉద్యమిస్తామన్నారు. దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం పునః సమీక్షించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆర్మూర్ క్రైస్తవ అసోసియేషన్ మండల అధ్యక్షులు జాన రమేష్,మండల ప్రధాన కార్యదర్శి పాస్టర్ రాజ్ పాల్ దినకర్,పాస్టర్ ప్రకాష్,పాస్టర్ ఆగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి-డిప్యూటీ మేయర్ సునీల్ రావు




(కరీంనగర్ జిల్లా బ్యూరో /సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-15 పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కరీంనగర్ ముఖరంపుర మల్టీపర్పస్ పార్క్ సమీపంలోని కార్ టాక్సీ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు బుధవారం ప్రారంభించారు. అజీమ్ ఉల్లా ఖాన్ మరియు ఖాజా ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల అశోక్, నిర్వాహకులు అజీమ్ ఉల్లా ఖాన్,ఖాజా ఖాన్,కార్ టాక్సీ స్టాండ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**-మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు**

**అయిజ ఎస్సై 2 కిరణ్**



**సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16**

అయిజ మున్సిపాలిటీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు రోడ్డు భద్రత వారోత్సవాలలో సందర్భంగా వాహనదారులకు హెచ్చరించారు. అనంతరం ఈ సందర్భంగా ఐజ ఎస్సై కిరణ్ మాట్లాడుతూ.. వాహనం నడుపుతున్న వ్యక్తి , వెనకాల కూర్చున్న వ్యక్తి ఇద్దరు కూడా హెల్మెట్ ధరించాల్సిందే..ఈ మధ్యకాలంలో మైనర్లు వాహనం నడపడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున తల్లిదండ్రులు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల మనకి మనమే ప్రమాదాలు కొని తెచ్చుకునే అవకాశం ఉంది.ప్రతి ఒక్కరూ మనం మొబైల్ ఫోన్లకు పౌచ్ ఎలా అయితే వేసుకుంటాము అలానే మన తలకు హెల్మెట్ పెట్టుకోవాలని ఆ మొబైల్ ఫోన్ పోతే తిరిగి తెచ్చుకోగలం కానీ ప్రాణం పోతే ఎవరు కూడా తెచ్చుకోలేం ఆ కుటుంబం రోడ్డున పడుతున్నది కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మద్యానికి దూరంగా ఉండి వాహనాలను నడపాలని తెలియజేయడం జరిగినది.మైనర్ నడిపి ప్రమాదం చేస్తే, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెల్లదు. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే, యజమానిపై ఐపిసి సెక్షన్ల కింద కేసు కూడా పెడతారు. జువైనల్ జస్టిస్ బోర్డ్ ముందు మైనర్‌ను హాజరుపరచాల్సి ఉంటుంది. రోడ్డు భద్రత, హెల్మెంట్, ట్రాఫిక్ నిబంధన, ఓవర్టేక్ తధితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మైనర్లకు అనుభవం, రోడ్డుపై అవగాహన తక్కువ. వేగం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉంటుందని, వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, రమణ, రవి నాయక్ పాల్గొన్నారు .

## అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డ్ నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన

**-అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప**



**సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 16:**

జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు, అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, పంట నాణ్యతను పరిశీలించారు. మద్దతు ధరతోనే రైతుకు మేలు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. రైతులు తాము కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు తమ పంటను విక్రయించుకోవాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల మధ్య చైతన్యం తీసుకువచ్చిన మహనీయులు అంబేద్కర్ : సనా ..



**బషీర్ బాగ్, ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ):**

అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతునే అణగారిన వర్గాల మధ్య అంబేద్కర్ చైతన్యం తీసుకొచ్చారని ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ మెంబర్ సనా తెలిపారు. ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సనా మాట్లాడుతూ సమాజంలో సమాన అవకాశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గం దోహదపడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరితేనే అంబేద్కర్ కన్న కలలు నిజమవుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ మౌళిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**గ్రామీణ విద్యుత్ సరఫరా మెరుగుదలకు సబ్ స్టేషన్ కీలకం.**

**పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అదనపు విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం.**

**నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఇంటి పట్టాల పంపిణీకి హామీ.**

**మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాల అమలు.**





**సత్తుపల్లి ఏప్రిల్ 15 సామాజిక.**

విద్యుత్ మౌళిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి సాధ్యం అవుతుందని డిప్యూటీ సి.ఏం. మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం గత కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విస్మరించిందని, భవిష్యత్తులో రేజర్ల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు అందిస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయి పేద ప్రజల కోసం ఖర్చు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలు డ్వాక్రా సంఘాలలో చేరి వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు.ఈ రోజే మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ధనికులు సమాజంలో ఎలా జీవిస్తారో అదే స్థాయిలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. రేజర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో లేఔట్ ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన మేరకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ రోజు డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా విడుదల అవుతుందని పేర్కొన్నారు. సుమారు 400 మందికి గృహ స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.తెలంగాణ. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటి విద్యుత్ మౌళిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి సాధ్యం అవుతుందని డిప్యూటీ సి.ఏం. మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం గత కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విస్మరించిందని, భవిష్యత్తులో రేజర్ల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు అందిస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయి పేద ప్రజల కోసం ఖర్చు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలు డ్వాక్రా సంఘాలలో చేరి వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ రోజే మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ధనికులు సమాజంలో ఎలా జీవిస్తారో అదే స్థాయిలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. రేజర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో లేఔట్ ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన మేరకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ రోజు డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా విడుదల అవుతుందని పేర్కొన్నారు. సుమారు 400 మందికి గృహ స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తున్నారు

**-తహసిల్దార్ సత్యనారాయణ కు కాలనీవాసులు వినతి పత్రం అందజేత..**



**ఆర్మూర్,ఏప్రిల్ 15(సామాజిక తెలంగాణ):**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లోని 7వ వార్డులో గల తిరుమల కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని కాలనీవాసులు తహసిల్దార్ సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయానికి బుధవారం కాలనీవాసులు తరలివచ్చారు.కస్తూరిబా స్కూల్ వెనుక ప్రభుత్వ స్థలం అనే బోర్డును కొందరు తొలగించారని వివరించారు. ఈ బోర్డును తొలగించి రోడ్డు స్థలాన్ని ఆక్రమించడానికి యత్నిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ స్థలంలోని రోడ్డుకు అడ్డంగా మొర్రం వేశారన్నారు. రోడ్డును ఆక్రమిస్తే ఇండ్లలోకి వెళ్లడానికి మార్గం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి చెందిన రోడ్డు స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తున్నందున రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

# కరీంనగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**
**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి) బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం కరీంనగర్ జిల్లా కోర్టు సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,సుడా చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి,ఉన్నత అధికారులు,వివిధ సంఘాల నాయకులు,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం విద్యతోనే సామాజిక మార్పు బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని,ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు.ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు.సుమారు 30 డిగ్రీలు పూర్తి చేశారు.సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి సేవలందించారన్నారు.విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు .రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు.పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంబేద్కర్ ఆశయాలతో ముందుకెళు తున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు.కేబినెట్లో నలుగురు దళిత మంత్రులు ఉన్నారని,స్పీకర్,డిప్యూటీ సీఎం గా దళితులే ఉన్నారని,కరీంనగర్ జిల్లాలో ముగ్గురం దళిత ఎమ్మెల్యేల ఉన్నామని,మమ్మల్ని సంప్రదిస్తే అండగా ఉంటామని పేర్కొన్నారు.ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని చొప్పదండి ఎమ్మెల్యే,మేడిపల్లి సత్యం పేర్కొన్నారు .కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు. ప్రజలు,సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని,క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు.సీపి గౌస్ ఆలం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన మాటలు ఎడ్యుకేట్ - ఆర్గనైజ్ నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు .అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు.తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు చేసుకున్నారు.జ్ఞానం,చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు.ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని,కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని అన్నారు. కేంద్ర న్యాయ,కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో మనం ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి,సామాజిక సమస్యల పరిష్కారానికి చదువే మూలమని అన్నారు. అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని,ఆయన ఆలోచనలను మనం ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు. ఆనవాయితీ ప్రకారం భీమ్ యాత్రను ప్రారంభించారు.అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ చిత్రా మిశ్రా,సీపీ గౌస్ ఆలం,మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,సుడా చైర్మన్గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఆర్డీఓ మహేశ్వర్,జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు,దళిత సంఘాల నాయకులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : తక్ధీర్.



బషీర్ బాగ్, ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అసోసియేషన్ ఫర్ పీపుల్ వుమెన్ రైట్స్ కన్వెన్షన్ రాష్ట్ర అధ్యక్షులు తక్ధీర్ కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా నగరంలోని సుచిత్ర లో ఆయన విగ్రహానికి తక్ధీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తక్ధీర్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతునే అణగారిన వర్గాల మధ్య అంబేద్కర్ చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. సమాజంలో సమాన అవకాశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గం దోహదపడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరితేనే అంబేద్కర్ కన్న కలలు నిజమవుతాయని పేర్కొన్నారు.

# నగరం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ జయంతి వేడుకలు విజయవంతం






సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 15 ఏప్రిల్ నగరం గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హుజరాబాద్ ఎమ్మెల్యే, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ సింగిల్ రమేష్, జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు, అమాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి సామ్రాజ్యం, అంబేద్కర్ వాది బిక్షపతి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపల్లి రవి, యూత్ కాంగ్రెస్ నాయకుడు చెరుకు సంపత్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

--- కవ్వంపల్లి రవి
రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
మాదిగ హక్కుల దండోరా

# హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

**-ఆయాచితుల లక్ష్మణ్ రావు..**




ఆర్మూర్,ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ): హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, దేవాలయాల విశిష్టత, ఆహారపు అలవాట్లు ప్రపంచానికే ఆదర్శమని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కొటార్మూర్ బస్తి హిందూ సమ్మేళన అధ్యక్షుడు పుట్టి మురళి అధ్యక్షతన జరిగిన సనాతన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని హిందూ బంధువులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని హనుమాన్ చాలీసా తో ప్రారంభం చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రధాన వక్తలు మాట్లాడారు. సీర్లాంచా అశోక్ వాఖ్యాతగా వ్యవహరించగా వక్తలు మాట్లాడారు.నేటి ఆధునిక యుగంలో మాతృమూర్తులు మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడే ప్రధాన పాత్రను పోషించాలని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు కోరారు.సోషల్ మీడియా ద్వారా కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని,మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువత మరిచి ఇతర దేశస్తుల అలవాట్లకు అలవాటు పడుతున్నారని ఇది ప్రమాదకరమని హెచ్చరించారు.నేటి యువత బర్త్ డే పార్టీలు,రేవ్ పార్టీలు, పబ్ లు అంటూ పాశ్చాత్య సంస్కృతి వైపు వెళుతూ చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే మన సనాతన ధర్మ ఆచారాలు, అలవాటు చేయాలని కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే హిందూ కుటుంబంగా ఉండే నడవడికను పిల్లలకు నేర్పాలని సూచించారు. హిందూ బంధువులందరూ ఒకే నినాదంతో ముందుకు వెళ్లాలని గడప లోపల కులం..గడప దాటితే మనమందరం హిందువులం అనే నగ్న సత్యాన్ని గ్రహించాలని కోరారు.ఇంట్లో మమ్మీ డాడీ లు అని పిల్లలతో పిలిపించుకోవడం ఒక ఫ్యాషన్ గా మారిందని, ఇంట్లో తల్లులు హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఉంటారన్న విషయాన్ని మరిచి మమ్మీ అనే పదానికి అలవాటు పడటం సిగ్గు పడాల్సిన విషయం అని అన్నారు.మమ్మీ అంటే ఒకసారి గూగుల్లో సెర్చ్ చేసి అర్థమెంటో మాతృమూర్తులు తెలుసుకోవాలని సూచించారు.కట్టు బోట్టుతో హిందూ సంప్రదాయాలతో ఉండే మన తల్లులు మమ్మీ అని పిలిపించుకోవడం సరైనది కాదన్నారు. సంస్కృతి సంప్రదాయాలపై అదిలాబాద్ జిల్లా నుండి వచ్చిన ఫణితుల మేఘనాథ్ శర్మ, జిల్లా కేంద్రానికి చెందిన బ్రహ్మశ్రీ బాల్యపల్లి సుబ్బారావు గురుస్వామిలు హిందూ సంస్కృతి సాంప్రదాయాలపై హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న హిందువులకు సనాతన ధర్మం గురించి విశ్లేషించి వివరించారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీనారాయణ,విశాఖ గంగారెడ్డి,నార్లపురం రాజేశం, లక్ష్మీ నరసయ్య,రుద్ర మధు, సంపత్,లక్ష్మీనారాయణ, గటడి శంకర్,సీర్లాంచా అశోక్,హరి ప్రసాద్, కౌన్సిలర్ ఖందేశ ప్రశాంత్,లింబాద్రి, పోశెట్టి,దేవి యూత్ రాము, దేవి యూత్ సభ్యులు, తిరుమల కాలనీ గంగాధర్, తిరుమల కాలనీ సభ్యులు, రవీందర్ గౌడ్,విశాఖ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించిన సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా , టేక్మాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ తిమ్మి గారి సుధాకర్ , మరియు టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ , ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ మజహర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టేక్మాల్ టౌన్ ప్రెసిడెంట్ బత్తుల కిషోర్, కాంతం,అంబేద్కర్ గారి 135 జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది పేద బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచి అన్ని వర్గాలకు న్యాయం చేకూరాలన్నదే చేయాలన్నదే అయన ఆకాంక్ష జై భీమ్

# జమ్మికుంటలో తెలంగాణ జాగృతిలో చేరిన వైఎస్ఆర్టీపీ నాయకులు



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ఏప్రిల్ 15, జమ్మికుంట పట్టణానికి చెందిన వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు అంబాల హరీష్తో పాటు యూత్ నాయకులు రితీష్, నరేష్, సురేష్, విజయ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవిత వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అంబాల హరీష్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజ సేవ చేయడానికి ఈ వేదిక అనుకూలమని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్థానిక స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18 న జరిగే తెలంగాణ ఉద్యమ కారుల సదస్సును విజయ వంతం చేసుకుందాం



హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 15

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యం లో ఈ నెల 18 తేదీన తార్నాక లోని మర్రి కృష్ణా రెడ్డి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల సదస్సును నిర్వహిస్తున్నాం. తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ సదస్సు నిర్వహిస్తున్నాం. ఈ సదస్సును విజయ వంతం చెయ్యాలని ప్రతి ఉద్యమ కారునికి పిలుపు నిస్తున్నాం. ఈ సదస్సుకి ముఖ్య అతిథి గా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ .,ప్రో ఖాసిం ప్రో కోదండరాం ఎమ్మెల్యే మందుల శామ్యూల్ డా కవ్వం పల్లి సత్యనారాయణ వెన్నెల గద్దర్ అక్క గారు తదితరులు హాజరు అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 2. సంవత్సరాలు పూర్తి అయిన ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు కోసం కమిటి ఏర్పాటు చేయక పోవటం తో ఉద్యమ కారులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటి కైన ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. 18 న కార్యాచరణ ను ప్రకటిస్తున్నాం. గత నెల లోనే కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం అనేక సార్లు ప్రకటించటం జరిగింది కానీ నేటి వరకు ప్రకటన రాలేదు. వెంటనే కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పాల్గొన్న వారు. చైర్మన్ డా చీమ శ్రీనివాస్ + దయానంద్ జగన్ యాదవ్ నాగజ్యోతి మంజూష దుగ్గని శ్యామల. శ్యామల. జోగు అంజయ్య భాను ప్రకాష్.ర్ .కే భూపాల్. శివకుమార్ నేత కొండా స్వామి. చంద్ర శేఖర్. రాంబాబు .నరసింహ . లక్మణ్

## నవభారత నిర్మాత, రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కప్పపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు

ఇబ్రహీంపట్నంశీ/ సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 15

కప్పపహాడ్ గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో, విరాళాలతో నిర్మించుకున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జంగిలి రాజశేఖర్, కార్యదర్శి జంగిలి ప్రశాంత్, కోశాధికారి జంగిలి ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ శిలాఫలకాన్ని గ్రామ సీనియర్ నాయకులు జంగిలి ఆశీర్వాదం, జంగిలి బిక్షపతి, జంగిలి యాదయ్య, స్వామి, మాజీ ఉప సర్పంచ్ మొహమ్మద్ మునీర్, ఉప సర్పంచ్ పల్లపు రమేష్, వివిధ పార్టీల నాయకులు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరి ఐక్యతను ప్రతిబింబించింది. గ్రామపంచాయతీ పాలకవర్గం, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం



అధ్యక్షుడు జంగిలి రాజశేఖర్ మాట్లాడుతూ, "అంబేద్కర్ కొందరి వాడు కాదు, అందరివాడు. చిన్నతనం నుండే ఎన్నో అవమానాలను ఎదుర్కొని రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన మహనీయుడు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు పల్లపు విగ్నేష్, జంగిలి దాస్, జంగిలి రవి, నీట్టు నరసింహ, జంగిలి లింగం, జంగిలి మహేందర్, జంగిలి లింగం, జంగిలి నరసింహ పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ బింగి గీతా రాములయ్య, ఉప సర్పంచ్ పల్లపు రమేష్, వార్డు సభ్యులు చేతల ఆనంద్, జంగిలి శంకర్, అరిగే అలివేలు శ్రీశైలం, పల్లపు విజయ శేఖర్, దొడ్డి అంజయ్య, జంగిలి బాలరాజ్, బూడిద లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు ఉడతల జలంధర్ గౌడ్, ఏర్పుల యాదయ్య, నెట్టు వీరయ్య, బూడిద మల్లారెడ్డి, ఆశీర్వాదం, జంగిలి బిక్షపతి, స్వామి, బూడిద వెంకటరెడ్డి, బూడిద మల్ రెడ్డి, రాజిరెడ్డి, ఉడతల సతీష్, జంగిలి దేవదాస్, నీట్టు నరసింహ, ఉడతల నరసింహ, వెంకటేష్, నీట్టు బాలరాజ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జంగిలి యాదయ్య, బింగి రాములయ్య, జంగిలి జంగయ్య, జంగిలి కృష్ణ, జంగిలి ప్రకాష్, జంగిలి అంజయ్య, జంగిలి రవీందర్ హాజరయ్యారు. యువజన నాయకులు జంగిలి శివకుమార్, జంగిలి భూషణ్, జంగిలి విష్ణువర్ధన్, జంగిలి బుగ్గ రాములు, జంగిలి నరేష్, జీవన్, ప్రవీణ్, సాయి, జంగిలి విక్రమ్, ప్రభాకర్, కర్ణాకర్, అరవింద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అంబేద్కర్ ఆశయాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది .

# హుగ్గేల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- ప్రారంభించిన హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి**

జహీరాబాద్,/ సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 15:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామంలో బుధవారం భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రఖ్యాత మెగూర్ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థులందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దృష్టి లోపాలతో బాధపడే వారు



బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే నాణ్యమైన వైద్యం అందించేందుకు ఈ శిబిరం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తమ గ్రామంలోనే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, మందులు మరియు సలహాలు అందించేలా చొరవ తీసుకున్న సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి గారిపై స్థానిక ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజల ఆరోగ్యం పట్ల సర్పంచ్ చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి,వార్డు సభ్యులు నరేష్,రాసమ్మ నాయకులు నర్సింహులు ,పాండురంగా రెడ్డి,రాములు,సిద్దారెడ్డి,పాండు ముదిరాజ్, మెగూర్ ఆసుపత్రి వైద్య బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషా రెడ్డి



సామాజిక తెలంగాణ ప్రతినిధి

అల్లాదుర్గ్ మండలం లొని ముస్లాపూర్, అప్పాజీపల్లి , రెడ్డిపల్లి,గ్రామాలలో, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం క్వింటాలుకు 2389 రూపాయలు సాధారణ వారి దానం రకానికి 2,369 రూపాయలు మద్దతు ధర కల్పించడం జరిగిందని వరి ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మే మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు రైతు నియమ నిబంధనలను అనుసరించే తగిన ధ్రువ పాత్రలు సమర్పించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య, ఏవో రాజేష్, ఏఈఓ నవీన్, సర్పంచాల ఫోరం మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ,శశిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,విరన్న, రమ్య బుంరెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజాగౌడ్ ,ఉపాధ్యక్షుడు సాయిబాబా, షోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, ,ఉప సర్పంచ్ శ్రీకాంత్, సొసైటి నిర్వాహకులు, శివ గౌడ్, సాయి, నాగయ్య,నాయకులు, ప్రభు , బక్కన , శ్రీను,మోగులయ్య, శివ, మహేందర్ రెడ్డి,కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నరు

# బీసీలకు నామినేటెడ్ పదవుల్లో జనాభా దామాషా ప్రకారం అవకాశం కల్పించాలి

**- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 15

జనాభా దామాషా ప్రకారం బీసీలకు త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ముఖ్యమంత్రికి మరియు పిసిసి అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు ఆయన హైదరాబాద్ హిమాయత్ నగర్ లోగల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ మరియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపురాజుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ . . .

గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు అడిగితే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇస్తామని చెప్పి బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పుడు అది కూడా చేయడం లేదని ఏదో తూ తూ మంత్రంగా ప్రాధాన్యత లేని పదవులను బీసీలకు కట్టబెడుతూ కేవలం ఒకే ఒక కులానికి అన్ని పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు కట్టబెడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న



బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బిల్లు ఆమోదిస్తే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకున్నదని అందువల్ల బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఐనప్పటికీ తమ పార్టీ తరఫున 42 శాతం సీట్లు కేటాయిస్తామన్న కాంగ్రెస్ పార్టీ తన మాటను నిలబెట్టుకోకపోయినప్పటికీ ప్రజలు జనరల్ స్థానాల్లో పోటీ చేసిన బీసీలను గెలిపించారని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో 61% బీసీలను గెలిపించారని ఇది బీసీల చైతన్యానికి నిదర్శనం అని అందువల్ల బీసీల చైతన్యాన్ని గుర్తించి త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 21 హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేక పోయారని ప్రత్యేక కమిటీ వేసి అఖిలపక్ష బీసీ సంఘాల నాయకులను అందులో బాధ్యులుగా చేర్చుకొని అందరి సూచనల మేరకు బీసీల అభివృద్ధి కొరకు తగు చర్యలు చేపట్టాలని ఇప్పటికే రెండు న్నర సంవత్సరాలు పూర్తయిందని మరో రెండు న్నర సంవత్సరాల మాత్రమే మిగిలి ఉన్నది అని ఈ సమయంలో బీసీలకు చేయాల్సినవి వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఆయన గుర్తు చేశారు .

## అక్రమ ఇసుక పైన సిసిఎస్ టీం మెరుపు దాడి




ఆర్మూర్,ఏప్రిల్ 15 (సామాజిక తెలంగాణ):

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్,ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది బుధవారం వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సమాచారం మేరకు 14టైర్ వేకిల్ 2 సెల్ ఫోన్స్ 2,2 డ్రైవర్స్ స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం వేల్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించడం జరిగింది.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com